నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

పట్టా భూమిని సీలింగ్ పట్టా నుంచి తొలగించాలి

నవ తెలంగాణ - మహమ్మదాబాద్



పట్టా భూమిని సీలింగ్ పట్టా నుండి తొలగించాలని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన రైతులు తహసిల్దార్ తిరుప తయ్యకు మంగళవారం వినతి పత్రం అంద జేశారు. మహమ్మదాబాద్ మల్కచెరువు సమీపంలోని సేరి స్థలం కు సంబంధించిన పాలు సర్వే నెంబర్లకు చెందిన వ్యవసాయ భూమి ధరణి పోర్టల్ వచ్చినకా పట్ట భూమి,సీలింగ్ పట్టగా మారిందని, ఈ భూమి మా అవసరానికి భూమి అమ్మాలన్నా,కొనుగోలు చేయాలన్న అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ భూమిని సీలింగ్ పట్టా నుంచి తొలగించి ఎప్పటిలాగే సొంత పట్టభూమిగా మార్చి మాకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్‌ను కోరారు. కాబట్టి సత్తయ్య దయ్యాల సత్తయ్య,చాకలి రాములు,చాకలి బుచ్చయ్య తదితర రైతులు ఉన్నారు.

హోం గార్డు కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విధినిర్వహణలో మరణించిన పదవ బెటాలియన్ కు చెందిన హోం గార్డు ధన్ రాజ్ రాథోడ్ కుటుంబానికి అండగా ఉంటానని, హెూమ్ గార్డ్ భార్య భావన కు ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గోర్ సేన జిల్లా అధ్యక్షులు ఛత్రపతి నాయక్ ఆధ్వర్యంలో హెూమ్ గార్డ్ ధన్ రాజ్ రాథోడ్ కుటుంబ సభ్యుల దీన పరిస్థితి ని ఎమ్మెల్యేని కలిసి వివరించారు.ఈ



కార్యక్రమంలో గోర్ సేన్ జిల్లా అధ్యక్షులు ఛత్రపతి నాయక్, ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ మండల చైర్మన్ వడ్యా తులసి రాం నాయక్, జిల్లా గిరిజన సేవా సంఘం నాయకులు బుక్య యాదగిరి నాయక్, చంధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరెకటికల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆరెకటికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆరెకటికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆరెకటికల సమస్యలను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొని వచ్చారు.ఆరెకటికల సమస్యల పై ఎమ్మెల్యే గారికి రిప్రెజెంటేషన్ ఇస్తూ ఆర్థికంగా వెనుకబడిన వారిని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా లోన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యను విన్న ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా మీ సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, ఆరెకటిక సంఘం నాయకులు మల్లేశం, ఖాజారామ్, శివరాములు, మహేందర్ జీ, వెంకటేశ్వర్ జీ, రవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జూ.కళాశాలలో క్విజ్, మానవ హారం

- ప్రతీ ఒక్కరు ఓటర్ నమోదుకై కృషి చేయాలి
- జిల్లా నోడల్ అధికారి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ బాలికల జూనియర్ కళాశాలలో ఓటరు చైతన్య మానవ హారం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో తెలంగాణా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా, స్వీప్ సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమాల్లో, పలు పాఠశాలల్లో , కళాశాలల్లో క్విజ్ పోటీ, మానవహారం, సంకల్ప పత్రాలు నింపడం ఓటర్ లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యార్థుల ద్వారా ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని , 18 సం. దాటిన ప్రతీ వారందరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని నోడల్ అధికారి అన్నారు. విద్యార్థినులు, అధ్యాపకులు మానవహారంగా సర్కిల్ రూపంలో నిల్చొని అందరికీ వినిపించేలా పలు నినాదాలిచ్చారు. ఓటు హక్కు...ప్రజల హక్కు, నిర్భయంగా ఓటేద్దాం...ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం, ఓటేసే బాధ్యత..మనందరి బాధ్యత, ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం, వంటి నినాదాలతో హెూరెత్తించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహా, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి కరుణశ్రీ, అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

వీధి కుక్కలను చంపిన నిందితులు అరెస్ట్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలోని అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలో ఫిబ్రవరి 15వ తేదీన 20 వీధి కుక్కలను చంపిన నిందితులను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ మందా నర్సింహారెడ్డి అత్తగారి ఊరైన పొన్న కళ్ళు లో పెంచుకున్న రెండు పెంపుడు కుక్కల పై వీధి కుక్కలు దాడి చేయడంతో అందులో ఒకటి చనిపోయిందని తెలిపారు. ఇది మనసులో పెట్టుకున్న ఆ వ్యక్తి తన స్నేహితులైన తారిక్ అహ్మద్,మహమ్మద్ తాహిర్ హైదరాబాద్ నుండి బెంజ్ కార్ లో వచ్చి అర్ధరాత్రి 20 కుక్కలను తుపాకీతో కాల్చి చంపాడని తెలిపారు. జాతీయ రహదారి పొన్నకల్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డుపై పడుకొని ఉన్న వీధి కుక్కలను విచక్షణ రహితంగా కాల్చి చంపారని తెలిపారు. మంగళవారం హైదరాబాదు నుండి అదే బెంజ్ కార్ లో ముగ్గురు వ్యక్తులు వచ్చి దావత్ చేస్తూ ఉంటుండగా భూత్పూర్ సిఐ రామకృష్ణ, అడ్డాకుల ఎస్సై ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అరెస్టు చేశామని తెలిపారు. వీరిపై క్రిమినల్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ కేసును ఒక ఛాలెంజ్ గా తీసుకొని సేదించిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవ తెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన స్వామి ఆంజనేయులు అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా ఎస్సై వెంకటేష్ తెల్ల వారు జామున పట్టుకున్నాడు.ట్రాక్టర్లకు ఎలాంటి పత్రాలు లేనందున కేసు నమోదు చేశామన్నారు.

కోతలు.... రైతుల వెతలు

విద్యుత్తు కోతల సమయం ఆసన్నమైన్నది. వేసవి ముదిరినాకొద్ది వినియోగం పెరగడం తరపరా తగ్గడం సమస్యలు తలెత్తడం షరా మామూలే.ముఖ్యంగా వ్యవసాయ పంటలకు మునుముందు అంతరాయం కలిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాణ్యమైన విద్యుత్ సరఫరా కాకపోతే దాని ప్రభావం సబ్ స్టేషన్లు విద్యుత్ వినియోగ వస్తువుల పై పడే అవకాశాలున్నాయి. ఎండిపోతున్న బోరు బావులు వాగులు వంకలు పడిపోతున్న భూగర్భ జలాలతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగే అవకాశాలున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గతం కంటే రెండు మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెబుతున్నారు. సరఫరా మాత్రం ఎరగక పోవడంతో తరచూ విద్యుత్ కోతలు బ్రేకింగ్ వచ్చి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన లు వ్యక్తం అవుతున్నాయి.

- తగ్గిన ఉత్పత్తి పెరిగిన వినియోగం
- ఇంకిపోతున్న బోరు బావులు
- ఎండుతున్న చెరువులు, రిజర్వాయర్లు

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వేసవి తీవ్రమైన కొద్ది విద్యుత్ కోతలు పెరిగి పోతున్నాయి.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో అంధకారం నెలకొనే పరిస్థితులు ఉన్నాయి. గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ఉక్క పోతకు జనం అల్లాడిపోతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది. అధికారికంగా 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ మాత్రమే సరఫరా ఉంది. ముఖ్యంగా వినియోగంకు దగ్గ సరఫరా తిరగడం లేదు. ప్రజలు విద్యుత్ సరఫరా పై అధికారులను సంప్రదించినా స్పందన లేకపోవడంతో రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు. ఉమ్మడి





మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర, కోయిలకొండ, జడ్చర్ల భూత్పూర్ ,మూసాపేట తదితర ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి సరఫరాలో అంతరాయాలు కలుగుతున్నాయి. రాత్రి వేళ దోమల బెడద ఎక్కువై చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి బిజినపల్లి, తిమ్మాజీపేట, తాడూరు, మండలాల్లోని పలు గ్రామాలల్లో గంటల తరబడి అంధకారంలోనే ఉండి పోయాయి. అచ్చంపేట పరిధిలో పలు సబ్‌స్టేసన్‌ల వద్ద ప్రజల నిరసనలు పరిస్థితులకు చేరుకుంది. వ్యవ సాయ పంటలకు ఎడాపెడా కోతలు ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా పై ఆ శాఖను వివరణ కోరగా ఉత్పత్తి పడిపోయిందన్నారు. అదే సమయంలో వినియోగం కూడా పెరగడంతో కరెంటు కోతలు తప్పడం లేదని చెబుతున్నారు. గద్వాల, అలంపూర్ ,వనపర్తి ప్రాంతాలలో విద్యుత్ కోతలు మొదలయ్యాయి. రవి పంటలు చివరి దశలో ఉండడంతో కోతల వల్ల దిగుబడి పడిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్తు వినియోగ దారుల్లో ఆందోళన తెలపండి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 80 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ఏడాది విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.భూగర్భ జలాలు పడిపోవడంతో బోరు బావులను తవ్వుతున్నారు.పాతాళ జలాన్ని తోడాలంటే విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలున్నాయి. ఇక విద్యుత్తు సైతం అధిక లోడుతో పేలి పోయే అవకాశాలు ఉన్నాయి. గృహ అవసరాలు గాలిపంకలు ఫ్రిడ్జిలు బల్బులు కాలిపోతాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా అవసరానికి తగ్గట్టుగా విద్యుత్ సరఫరాను పెంచాల్సిన అవసరం ఉందని పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

మెరుగైన విద్యుత్తు రాకపోతే బతుకులు ఆగమే

మాకు రిజర్వాయర్లు చెరువులు ఏమీ లేవు. బోరు బావుల మీద ఆధారపడి సాగు చేసుకుంటున్నాం. ఈ ఏడాది భూగర్భ జలాలు పడిపోయాయి.300 ఫీట్లేసిన నీళ్ల రావడం లేదు. అందుకే నాణ్యమైన విద్యుత్ తో భూగర్భ జలాన్ని చూడాల్సి వస్తోంది. రైతులను వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరుతున్నాం.

శివ రైతు, గుంతకోడూరు తాడూరు మండలం



గృహలక్ష్మి,ఇందిరమ్మ ఇండ్ల పేరుతో చెలగాటం

- బీఆర్ఎస్ నాయకులు అరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేయలేదు ప్రాసెస్ ప్రారంభించలేదు.
- ఐదు ఆరు సంవత్సరాల నుంచి ప్రజలకు ఎదురుచూపు

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గృహలక్ష్మి అనే పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపనం చేసి 2024 ఎన్నికల సంవత్సరానికి నెల ముందు ఇస్తున్నట్టు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. దానికి గృహలక్ష్మి లబ్ధిదారులకు రెండు రోజులు గడువులు ఇచ్చి కుల ధ్రువీకరణ పత్రం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం సంబంధిత పత్రాలు సమకూర్చుకోవాలని కండిషన్స్ పెట్టడం జరిగింది. తరువాత కొంతమంది లబ్దిదారులను ఎంపిక చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారిచే గృహలక్ష్మి ప్రొసిడింగ్ పేపర్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. గృహలక్ష్మి పథకంను వెంబడే ప్రారంభం చేయకుండా ఎన్నికల కోడ్ వచ్చిందని చేతులెత్తేశారు. కేవలం ఓట్ల కోసమే ఆశ చూపి ప్రజలకు మోసం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం2024 ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను డిసెంబర్





9న అమలు చేస్తానని చెప్పి ప్రజలకు అత్యంత అవసరమైనటువంటి కావలసిన కొన్ని పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాలను ప్రకటించకుండా చిన్నచిన్న హామీలను ప్రజలకు అవసరం లేని ప్రజలు అడగలేని వాటిని ప్రకటించి భుజాలు కొట్టుకుంటున్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి నియోజకవర్గాలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్టు ప్రకటించి ఈ పథకానికి ప్రారంభించడం జరిగింది. కానీ ఇప్పటివరకు లబ్ధిదారులను ఎంపిక చేయలేదు ప్రాసెస్ ప్రారంభించలేదు, ఇప్పుడు మళ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పేరుతో మోసం చేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎలక్షన్లకు ముందు కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నట్టు ఆశ చూపి ప్రజలకు మధ్య పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపుగా ఐదు ఆరు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నాం ప్రజలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో కట్టుకుందామని ఎదురుచూస్తున్న కానీ ఫలితం లేదు అని నిరాశ పడి ఇల్లు లేని వారు వర్షాకాలం వస్తే ఇంకా ఇబ్బంది అయితదని చెప్పి ఇప్పుడు కొంతమంది అప్పులు చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించుకుంటున్నారు. ఇకపై ప్రభుత్వం ఇస్తాదని ఆశపడకూడదని తెలిపారు.

వాహనాల తనిఖీల్లో రూ. లక్ష 40వేలు సీజ్

నవతెలంగాణ- వనపర్తి

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో చేపట్టిన వాహనాల తనిఖీల్లో లక్ష 40 వేల రూపాయలు సీజ్ చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షత కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టారు. జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో కర్నూల్ బైపాస్ రోడ్డు చెక్ పోస్ట్ దగ్గర వాహనల తనిఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి కర్నూలు నుండి వీపనగండ్లకు తన కారులో నంబర్ 31 ఏఆర్ 7136 దానిలో లక్ష 40 వేల రూపాయలు ఉన్నాయి. అట్టి రూపాయలకు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైన 50వేల రూపాయల కంట్టే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఆమె పేర్కొన్నారు.ఒక వేళ తీసుకెళ్తే రసీదు, తగిన పత్రాలు వాటి వివరాలు ఉండాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లరాధని ఎస్పై తెలిపారు.

నాలుగు గ్రామాలల్లో మద్యం పట్టివేత

నవతెలంగాణ -మాగనూర్

మాగనూరు మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండటం వల్ల మాగనూరు ఎస్సై ఇద్దరు కానిస్టేబుల్ తో వెళ్లి



మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలను రైడ్ చేయడం వల్ల ఈరోజు మాకు వచ్చిన సమాచారం మేరకు, మాగనూర్(14బాటిళ్లు), వార్యూర్(13), నేరడగం(13, మంది పల్లి(8) బెల్ట్ షాప్స్ పై రైడ్ ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ చేశారు.

మండల పరిషత్ జర్నల్ ఫండ్ ఇస్తానుసారంగా ఖర్చు...?

- బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ అధికార అహంకారంతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పలువురు ఆరోపణ

నవ తెలగాణ- అచ్చంపేట

మండల పరిషత్ జనరల్ ఫండ్ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయింది అచ్చంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో తన అవినీతి బహిర్గతం అవుతుందనే ఉద్దేశంతో ముందు జాగ్రత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అని పట్టణంలో చర్చ బలంగా జరుగుతుంది. అచ్చంపేట ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎమ్మెల్యే ఆసక్తి చూపడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రశ్నించకుండా గమ్మున ఉంటున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ అధికార అహంకారంతో ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన వారు నేడు ఎమ్మెల్యే మెప్పుకోసం తన అవినీతిని



కపించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. అనేది సొంతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. లింగాల మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఇతర పార్టీ వాళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని ఏకంగా తీర్మానం చేశారు. దీనినిబట్టి అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఏ విధంగా ఉంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. గతంలో ప్రభుత్వం ఎమ్మెల్యే అధికారంలో ఉండడంతో ఎంపీపీ ఆమె భర్త సహకారంతో పాత బిల్లులకు జనరల్ ఫండ్ నిధులు ఖర్చు చేసినట్లు రికార్డులు సృష్టించారని ఆరోపణలు ఉన్నాయి. తనకు అనుకూలంగా ఉన్న మన్నేవారిపల్లి , ఘనపూర్ ఎంపీటీసీలను రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మెప్పు కోసం పని చేయడానికి కృషి చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా అప్పటికి అచ్చంపేట మండల పరిషత్ జనరల్ ఫండ్ ఖర్చుల పైన జడ్పీ సీఈవో, ఉన్నత అధికారులు విచారణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

కంటి వైద్య శిబిరం విజయవంతం



ఆత్మకూర్ : మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహబూబ్‌నగర్ కందూరు రామ్‌రెడ్డి లైన్స్‌క్లబ్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వ ర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి పరీక్షా శిబిరంలో పాల్గొన్న 50 మంది కంటి చూపు బాధితులు ఆప్తాలని అసిస్టెంట్ రిటైర్డ్ దేవేందర్ కంటి పరీక్షలు నిర్వహించి 28 మంది కంటి చూపు బాధ్యతలకు శుక్లాలు ఉన్నాయని గుర్తించి వారికి కందూరు రాంరెడ్డి లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ప్రత్యేక వాహనంలో కంటి ఆపరేషన్‌కు మహబూబ్ నగర్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ అర్మో , డా . హరినాథ్ , హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్ గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాష , మొహమ్మద్ ఖాజా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

28న వనపర్తి బార్ కౌన్సిల్ ఎన్నికలు



వనపర్తి : వనపర్తి జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్ష ఎన్నికలు నామినేషన్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ప్రముఖ న్యాయవాదులు, ప్రస్తుత అధ్యక్షులు చెవ్వమోహన్ కుమార్ యాదవ్ మంగళవారం నామినేషన్ దా ఖలు చేశారు. న్యాయవాది డి.కిరణ్ కుమార్ నా మినే షన్లను ఎన్నికల అధికారి ఉత్తరయ్యకు సమర్పించారు. ఈ నెల 28న ఎన్నికలు జరుగనున్నాయి. వైస్ ప్రెసిడెంట్, జర్నల్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ ,ట్రెజరర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ, లేడీ రిప్రజెంటేటివ్ తో పాటు ఐదు మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లను బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎన్నుకోనున్నారు. అదేరోజు సాయంత్రం ఫలితాలు వెల్లడవుతాయని ఉత్తరయ్య తెలిపారు.

కోతలు పూర్తయ్యేవరకు..
పరిశ్రమను నడిపించాలి : చెరుకు రైతు సంఘం



ఆత్మకూర్ : చెరుకు కోతలు పూర్తయ్యేవరకు కృష్ణవేణి చెరుకు పరిశ్రమ నడిపించాలని చెరుకు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఇట్టి ప్రకటనలో 2024 సీజన్ కు గాను కృష్ణవేణి పరిశ్రమ పరిధిలోని చెరుకు పంటను పండించిన రైతులకు సంబంధించి కోతలు ఇంకా పూర్తి కాలేదు పరిశ్రమ వారు ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేసుకోగలరని పరిశ్రమను మూసివేస్తామని ప్రకటన జారీ చేశారని పేర్కొన్నారు. చెరుకు పంట కొన్ని గ్రామాలలో పూతలు పూర్తి కాలేదు దాదాపు 220 ఎకరాలు 7 టన్నుల వరకు చెరుకు కోతలు మిగిలి ఉన్నాయి కావున రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా గడువును పొడిగిస్తూ రైతులను కోతలు పూర్తి అయ్యేవరకు పరిశ్రమలు నడపాలని కోరారు. కార్యక్రమంలో ఏ రాజన్న అధ్యక్షులు ఉపాధ్యక్షులు వాసారెడ్డి, ఆంజనేయులు, కే నారాయణ సహాయ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డి ,అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



ఆత్మకూరు : ఎం.వీ.రామన్ పాఠశాల ఘనంగా 35 వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. .వనపర్తి జిల్లాలోని ఆత్మ కూరు పట్టణంలోని ఎం వీ.రామన్ పాఠశాల ఘనంగా 35 వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సైన్స్ ఫేర్ , సబ్జెక్ట్ ఎక్స్ పో లను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆస్సీ శ్రీధర్ అధ్యక్షత వహించగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వచ్చి ..పాఠశాల ఈ స్థాయిలో వేడుకలు జరుకోవడానికి కృషి చేసిన ఉపాధ్యాయుల్ని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలి పారు. 35 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ పాఠశాలలో చది విన్నవారు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్థాయిలో ఉన్నత స్థాయి లకు ఎదగడం సంతోష దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ , ప్రిన్సిపాల్ , అకాడమిక్ అడ్వైజర్, వైస్ ప్రిన్సిపాల్ లతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

లేబర్ ఆఫీసు సిబ్బందిని ..
నియమించాలని వినతి : ఐఎఫ్‌టీయూ



ఆత్మకూరు : రాష్ట్రంలోని వనపర్తి జిల్లాలో ని లేబర్ కార్యాలయంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్ కు మంగళవారం ఐఎఫ్‌టీయూ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.రాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుంచి వనపర్తి లేబర్ ఆఫీసు నందు లేబర్ ఆఫీసర్ , జూనియర్ అసిస్టెంట్ ,సీనియర్ అసిస్టెంట్ ,కంప్యూటర్ ఆపరేటర్ ఖాళీగా ఉన్నాయని, దీంతో భవన కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జిల్లా కార్యాలయంలో సరిపడా సిబ్బందిని నియమించాలని కోరారు. అదేవిధంగా ఇటీవల లేబర్ కార్డు కోసం సర్వర్ బిజీగా వస్తున్నదని , సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేబర్ కార్డులలో తప్పులు సవరించుటకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు అవకాశం కల్పించాలని కోరారు.

ఇసుక డంప్ సీజ్



ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు (06) ఇసుకడంపులను ఆత్మకూరు ఎస్ఐ నరేందర్ , సిబ్బందితో కలిసి గుర్తించి స్థానిక ఎమ్మార్వోకి సమాచారం ఇవ్వగా ఎమ్మార్వో , ఆర్ఐ జయమ్మని ఇసుక డంపుల దగ్గరికి పంపించి సీజ్ చేసి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎవరైనా అక్రమంగా ఇసుక డంపుల నిల్వలకు పాల్పడితే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

బీడీ కూలి పెంపు కోసం సమ్మె నోటీస్ : సీఐటీయూ

నవతెలంగాణ : ఆత్మకూరు

బీడీ కార్మికుల పీఎఫ్‌లో యాజమాన్యం వాటా జామచేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎం.డీ. మహమూద్ డిమాండ్ . ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీడీ కార్మికుల కూలిరెట్ల పెంపుకోసం మంగళవారం చిన్న చింతకుంట మండల్ కేంద్రంలో సీఐటీయూ అనుబంధం తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ నోటిస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్ రమేష్ అధ్యక్షత వహించగా ఈ సమావేశం ను ఉద్దేశించి తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డీ. మహమూద్ , మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బీ.వేణు గోపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎ. బుచ్చన్న, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జీ.ఎస్. గోపి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బీ. వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, కేవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాముసుందర్‌లు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా లో ఉన్న బీడీ కార్మికుల వేతనాలు ఒప్పందం రెండు సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా డిమాండ్ నోటీస్ చిన్న చింతకుంటలో యాజమాన్యలకు ఇవ్వడం జరిగిందన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలనీ, వెయ్యి బీడీలకి రూ. 400 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ ఇవ్వాలని, కార్మికుల వాటాతో పాటు యాజమాన్యం వాటని జామజేయాలని డిమాండ్ చేశారు. బీడీ చేసే కార్మికులందరికి జీవన భృతి ఇవ్వాలని, అమరచింత లో 4 వందల బీడీ గుర్తింపు కార్డులు ఉన్న అందరికి జీవన భృతి చాలా మందికి రావడం లేదని, అధికారికంగా మాత్రం అమరచింత లో 6 వందల జీవన భృతి పింఛన్ లు వస్తున్నాయా, అర్హులైన బీడీ కార్మికులకు కాకుండా వేరే వాళ్ళకి జీవన భృతి కింద పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని, వెంటనే అధికారులు స్పందించి అర్హులైన బీడీ కార్మికులందరికీ జీవన ప్రతి ఇవ్వాలని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. యాజమాన్యం డిమాండ్ నోటీస్ ఇచ్చిన 15 రోజులో కార్మికులు, సంఘము నాయకులతో చర్చలు జరిపి కూలీ రేట్లు పెంచాలని లేనియెడల కార్మికులు సమ్మె బాట పాటవలిసి వస్తుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీడీ కార్మిక సంఘము నాయకులు ఎస్. అనంతమ్మ, వసంత, ఎస్. రవి, సుజ్ఞానం, విష్ణు, కాకి శ్రీను, సుధాకర్, విజయ్, ప్రకాశం, నిశాంత్, టీ.వీ. వెంకటన్న, మాణిక్యమ్మ, తిరుమల శ్రీను, రాఘవేంద్ర, చంటి, రఘు తదితరులు పాల్గొన్నారు.



చేతకాని తనం వల్లే కష్టాలు ..!

- ఎండిన వరి పంటలు - రైతుల దిగాలు
- జూపల్లి నీళ్లు తీసుకెళ్తుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్లు ...
- జెడ్పీటీసి కృష్ణయ్య యాదవ్,నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

అధికార పార్టీ నాయకుల చేతకానితనం వల్లే రైతులకు కష్టాలు మొదలయ్యాయని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ విరుచుకుపడ్డారు. మంగళవారం దంతనూర్ గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంటలను పండించే రైతుల పంటలకు కరెంటు, నీరు అందక గోసలు పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు మండల అధికార కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని తీసుకెళ్తుంటే నాయకులు, నియోజకవర్గ ఎమ్మెల్యే చేతకాని తనం లాగా చూస్తున్నట్టు ఉందని ఎద్దేవాచేశారు. స్థానిక రైతులకు సున్నం పెట్టి పక్కల నియోజకవర్గ నేతలకు దండం పెట్టినట్లు ఎమ్మెల్యే శైలీ ఉందని, రైతులను ఆదుకోవాలి అనే తపన లేనట్లు కనపడుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖరీఫ్ లో 18000ఎకరాల భూమి సాగు అయ్యేదని,ఒక్క ఎకరా కూడా ఎండిన దాఖలాలు లేవన్నారు. పెట్టుబడి కింద సకాలంలో రైతుబంధు డబ్బులు జమ అయ్యేవని ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో రైతులు 8000 ఎకరాలలో వరి సాగు చేస్తే అందులో దాదాపు 2000 నుండి 2500 ఎకరాల వరకు కరెంటు, నీళ్ల సదుపాయాలు అందక ఎండిపోయాయన్నారు. ఇప్పటికీ రైతుల అకౌంట్లో డబ్బులు జమ కాలేదని వాపోయారు.పంటలు ఎండిపోయి రైతులు దిగాలు పడుతుంటే అత్యుత్తమ రాజకీయాల స్వలా భం కోసం నాయకులు పాకు లాడుతున్నరన్నారు. దంతనూ ర్ గ్రామంలో కౌలు రైతు బేరి గట్టన్న పండించిన రెండున్నర ఎకరాలకు నీళ్ళు అందక,కరెంటు సరిపోక పంట ఎకరన్నర ఎండిపోయిందని సూచించారు.అలాంటి వారికి స్థానిక ఎమ్మెల్యే నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలన్నారు. అనంతరం బేరి గట్టన్న మాట్లాడుతూ...పంట చేతికి రాక ఎండిపోవడంతో మేకలకు పడావు ఇడిసినట్లు వెల్లడించారు. కౌలు డబ్బులతో పాటు 50000 వేల రూపాయల నష్టం వాటిల్లినట్టు తెలిపారు.పంటను పరిశీలించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు కురుమూర్తి, మాజీ సర్పంచులు శివ శంకర్, ఆంజనేయులు, కోట్ల తిరుపతయ్య, శ్రావణి జమ్ములు, కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, మాజీ డైరెక్టర్ దేశీ వెంకటేష్, నాయకులు విష్ణు, శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలి

- వర్థంతి సభలో ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి



వనపర్తి : ప్రతి మహిళ వీర తెలంగాణ పోరాట యోధురాలు, కమ్యూనిస్టు నేత మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలని ఐద్వా వనపర్తి జిల్లా కార్యదర్శి లక్ష్మి పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం రెండవ వర్థంతి సందర్భంగా వనపర్తి జిల్లా భగత్ సింగ్ నగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజం మంగళవారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచి భూస్వాముల గుండెల్లో బుగులు పుట్టేలా 16 సంవత్సరాలకే తుపాకీ చేత బట్టి ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. అట్టడుగు కులాలకు బలహీనులకు నేనున్నానని భరోసాని ఇచ్చి ఊరురా తిరిగి ప్రతి ఇల్లు ప్రతిపల్లె నిరంతరం తనను తలుచుకునే విధంగా పోరాటం చేసి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎంతో మందికి భూములు పంచారన్నారు. మల్లు స్వరాజ్యం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మహిళల ఆత్మగౌరవం కోసము మరుగుదొడ్ల కోసం పోరాడినా వ్యక్తి మల్లు స్వరాజ్యం అని, మహిళలని చైతన్యవంతం చేసిన చరిత్ర ఆమెకు ఉందని చెప్పారు. తామంతా ఆమె స్పూర్తితోనే పోరాటంలోకి అడుగుపెట్టామని, ఇప్పటికీ ఇంకా కొనసాగడానికి ఆదర్శం మల్లు స్వరాజ్యం గారే అని, ఆమె ఆశయాల కోసం తమ ఊపిరి ఉన్నంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఆమె కోరుకున్న సమాజ మార్పు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు ఉమా, జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీలా, రేణుక, కవిత, శామల, రక్షత, భాగ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల రాజీనామా



నవతెలంగాణ : వనపర్తి

వనపర్తి టీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు తమ పదవులకు రాజీనామా చేశారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్రావుకు తమ రాజీనామా పత్రాలను మంగళవారం వేర్వేరుగా సమర్పించారు. అనంతరం గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నిర్ణయం మేరకు పార్టీలోని మరొకరికి అవకాశం కల్పించడానికి చైర్మెన్, వైస్ చైర్మన్ పదవుల నుండి వైదొలిగినట్లు వారు పేర్కొన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు పార్టీలో చర్చించిన తర్వాత తాము స్వచ్ఛందంగా వైదొలిగామని తెలిపారు. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాలుగు సంవత్సరాల నాలుగు నెలల పాటు వనపర్తి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారముతో పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని అన్నారు. సహకరించిన పార్టీకి, కౌన్సిలర్లకు,అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు కురుమూర్తి యాదవ్, నందిమల్ల.అశోక్, గంధం.పరంజ్యోతి, సయ్యద్, జామీల్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మహేష్, పాకనాటి.కృష్ణ, నాగన్న యాదవ్, బాషా నాయక్, నాయకులు ఉంగ్లము తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, షరవంద, స్టార్.రహీమ్, ఎల్ఐసి కృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభం



వనపర్తి : వనపర్తి జిల్లాలో ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం పని ప్రదేశంలో శిశు సంరక్షణ కేంద్రం (వర్క్‌సైట్) పాఠశాల ను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఇటుకలు పట్టుకోవడం అలవాటు చేసుకున్న వారి చిన్ని చేతులు మొదటిసారిగా స్లేట్‌లను పట్టుకున్నాయని, వారిలో చాలామంది ఇంతకు ముందు స్కూల్ డ్రెస్ వేసుకోలేదని, సరైన స్కూల్‌కి వెళ్లలేదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి, ఈ రోజు వనపర్తి జిల్లా మెట్టుపల్లీ గ్రామంలో ఒడిశాకు చెందిన ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం పని ప్రదేశంలో సంరక్షణ కేంద్రం వర్క్‌సైట్ పాఠశాలను ప్రారంభించినప్పుడు, వారు ఆనందానికి అవధులు లేకుండా పోయాయని ఆమె తెలిపారు. పిల్లల్ను వారి వయస్సును బట్టి కొత్త యూనిఫారాలు, స్లేట్లు లేదా నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలు, పెన్సిళ్లు మరియు పెన్నులు పొందారని ఆమె తెలిపారు. ఏడీ ఎట్ యాక్షన్ స్వచ్ఛంద సంస్థ (%చీ+ఉ%) జి. సురేష్, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (సిడిపిఓ) ఆధ్వర్యంలో 49 మంది వలస కూలీల పిల్లలను పాఠశాలలో చేర్పించి తరగతులు ప్రారంభించడం ఎంతో సంతోషం అన్నారు. ఎయిడ్ ఎట్ యాక్షన్ మల్టీ-గ్రేడ్ టీచింగ్‌లో శిక్షణ పొందిన వాలంటీర్ ఉపాధ్యాయులలను ఏర్పాటు చేశారని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు నర్సరీ నుంచి 2 తరగతి వరకు తరగతులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎన్జీవో ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బూట్లు యూనిఫామ్, పెన్సిల్లు, నోట్ పుస్తకాలు పలుకలు పెన్నులు వంటివి పంపిణీ చేశారని తెలిపారు. చైల్డ్ డిపార్ట్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పప్పు, బియ్యం, కోడిగుడ్లు, బాలామృతం మొదలగు పోస్ట్ కి ఆహారము అందిస్తారని తెలిపారు. పాఠశాల పర్యవేక్షణను కూడా అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్, సిడిపిఓ సిబ్బంది, వనపర్తి డిఎస్పి జే వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణం, ఆత్మకూరు సిఐ శివ కుమార్, ఏ హెచ్ టి యు ఇన్చార్జి ఎస్ఐ అంజద్, వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న, రామరాజు, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి అజ్జకోలు మాజీ సర్పంచ్



మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామ మాజీ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారితో పాటు డైరెక్టర్ కుర్వ నరసింహులు నాయకులు జయచందర్, పరుషరాం రెడ్డి,డీఎస్ నారాయణ, 50 మంది నాయకులు చేరిన సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కొత్తకోటలో కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మసత్యం మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా నమ్మిన టీడీపీ నుంచి సర్పంచ్‌గా గెలిచిన తాము గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ లో చేరి అందరి అభిమానం పొందామని సూచించారు. కొందరి నాయకుల తీరు నచ్చకపోవడమే కాకుండా అధికార పార్టీ వల్లే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని భావిస్తూ... అందరి అభిప్రాయ మేరకు స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు వెల్లడించారు. అదేవిదంగా నర్సింగ పురం గ్రామ ప్రజలు కొందరు కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,నాయకులు టిసి నాగన్న యాదవ్, గోపిస్వామి, హనుమాన్ రావ్,ఆయా గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com



ఉపాధి కూలీలకు రూ.600

నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలంలోని వెంకటాపూర్, ఉప్పలపాడు గ్రామాలలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి.బాలస్వామి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఐదు వారాలు పనిచేసిన నేటికి కూడా బిల్లులు రాలేదని కూలీలు తెలిపారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించకుండా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ కూలీలతో గొడ్డు చాకిరి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కూలీల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడి కూలీలకు భద్రత కల్పించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు రోజుకు రూ.600, 210 దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. చేసిన పనులకు కనీసం 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలివేల, సైదులు, మనెమ్మ, తిరుపతయ్య, కృష్ణయ్య, సాలమ్మ, కృష్ణవేణి, నిర్మల, గువ్వ బాలయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో వైద్య ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గంగారంలో జాతీయ సేవా పథకంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలందరికి బీపీ, షుగర్ వైద్య సేవలు ఉచితంగా డాక్టరు తేజస్విని, డాక్టరు ఆలోచనా అందచేశారు. 20మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన పరీక్షలు ఉచితంగా చేశామన్నారు. మంచి ఆహారంతోనే ఆరోగ్యం ముడిపడి ఉంటుందని తెలిపారు. మనం తీసుకునే ఆహారం కంటే మంచి వైద్యం ఏది ఉండదన్నారు. అందులో భాగంగా మహిళలు, పురుషులకు చికిత్స ఇవ్వబడినది. ఈ పథకం లో భాగంగా పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపం గురించి ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలకు తొలి దశలలోనే సరిపడ ఆరోగ్యమైన ఆహారం ఇవ్వడం వలన ఏ పోషకాహార లోపం దరిదాపుల్లోకి రాదన్నారు. సమతుల్య ఆహారం చక్కనైన ఆరోగ్యానికి చిహ్నామన్నారు. 4వ రోజు ఎన్ఎస్ఎస్ అధికరులు ఈ.సత్యనారాయణ, కె.సాధన ప్రజల ఆర్యోగం కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు.

15 నుంచి భగత్ సింగ్ వర్ధంతి సభలు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఈనెల 15 నుంచి 30 వరకు జరిగే భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ లో వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సోమవారం వర్ధంతి సభలకు సంబంధించిన గోడపత్రికను స్థానిక విద్యార్థులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొని చిన్నతనంలోని ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ ఆశ్రయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బాలకృష్ణ, సాయి, వంశీ, భరత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన పిట్ల ప్రశాంత్ ఆత్మహత్య చేసుకొని మరణించడంతో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో అతని మృత దేహాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఈదుల నరేందర్ రెడ్డి నాయకులు మాధవరం హనుమంతరావు, బాబుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుకోవాలని ఆసక్తికర 6, 7, 8, 9వ తరగతి విద్యార్థులు బాలికల గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల కొరకు ఈ నెల 23వ తేదీ లోగా బీఎల్‌వీ సెట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లోని ఉన్నత పాఠశాలల్లో 5, 6, 7, 8వ తరగతులు చదువుతున్న విద్యార్థులు గురుకుల పాఠశాలలో మిగిలిపోయిన సీట్ల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తాండలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

- 600 లీటర్ల లీటర్ల బెల్లం పాకం ధ్వంసం
- ఇద్దరిపై కేసు నమోదు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల, మారేడు మాన్ దీన్నే తాండాలలో నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు కొల్లాపూర్ సీఐ బి.నాగిరెడ్డి తెలిపారు. ఈ దాడులలో 600 లీటర్ల బెల్లం పాకాన్ని నాటుసారా కోసం నిలువ ఉంచగా గుర్తించి బెల్లం పాకాన్ని ధ్వంసం చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ బి.నాగిరెడ్డి తెలిపారు. ఈ దాడులలో సీఐ బాలకృష్ణారెడ్డి, కొల్లాపూర్ ఎస్సై కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బుజ్జగింపుల పర్వం

- స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రలోభాలకు గురి చేస్తున్న నాయకులు
- పార్టీ మారితే లక్షల్లో డబ్బు ఇస్తామంటూ బంపర్ ఆఫర్
- తీర్థయాత్రలకు సిద్ధమవుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు
- విజయంపై ఎవరి ధీమా వారిదే..!





నవతెలంగాణ- కల్వకుర్తి

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీ అయినా బీఆర్ఎస్ తమ పార్టీకి చెందిన సభ్యులను బుజ్జగించే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1439 మంది ఓటర్లు ఉండగా అందులో అత్యధిక శాతం ఎంపీటీసీలు ఉన్నారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు అధిక మంది ఉండడంతో వారు పార్టీని వీడి వెళ్లకుండా ఆ పార్టీ అభ్యర్థి నవీన్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ కొంతమంది సభ్యులు అధికార పార్టీలో చేరుతూనే ఉన్నారు. అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు ప్రతిపక్ష పార్టీ సభ్యులను ప్రలోభాలకు గురిచేసి తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పార్టీ మారితే లక్షల్లో డబ్బులు చెల్లిస్తామంటూ బంపర్ ఆఫర్ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. ప్రతి ఓటుకు మూడు నుంచి ఐదు లక్షల రూపాయల వరకు ఇచ్చే అవకాశం ఉందనే ప్రచారం సాగుతుంది. ప్రతిపక్ష పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులను తీర్థయాత్రలకు పంపించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

- విజయంపై ఎవరి ధీమా వారిదే..!

ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న ఇరు పార్టీల అభ్యర్థులు విజయం పై ఎవరికి వారే ధీమాతో ముందుకు సాగుతున్నారు. ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీకి దాదాపు 800 పై చిలుకు ఓట్లు ఉన్నాయి. వాటిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ కొంతమంది ఎంపీటీసీలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి లో ఆందోళన మొదలైంది. అధికార పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన్నే జీవన్ రెడ్డి మాత్రం విజయంపై నూటికి నూరు శాతం ముందుకు సాగుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. అచ్చంపేట, షాద్నగర్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి తదితర నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల వివరాలు..

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం ఓట్లు 1439 ఉండగా అందులో ఎంపీలకు రెండు ఓట్లు, ఎమ్మెల్యేలకు 14 ఓట్లు, ఎమ్మెల్సీలకు మూడు ఓట్లు, ఎంపీటీసీలకు 888 ఓట్లు, జడ్పీటీసీలకు 83 ఓట్లు, కౌన్సిలర్లకు 449 ఓట్లు ఉన్నాయి. ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలుపొందాలంటే 750 ఓట్లకు పైగాని అభ్యర్థికి పడాల్సి ఉంది. ఈ ఎన్నికలను ఇరుపార్టీల నాయకులు ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని ముందు కు సాగుతున్నారు. ఈనెల 28న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

పది పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని మౌలిక సదుపాయాల కల్పన, ప్రహరీ, భద్రతా అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు పరిశీలించడంతోపాటు క్యూస్షన్ పేపర్ సీల్ ఓపెనింగ్, క్లోజింగ్, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. లోటుపాట్లు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులకు పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంగళవారం రెండో రోజు ద్వితీయ భాష హిందీ పరీక్షకు 10,524 మంది విద్యార్థులకు గాను 10,505 మంది హాజరుకాగా 19మంది గైర్హాజరయ్యారని, డీఈఓ తెలిపారు.

బిజినపల్లి బాలికల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పరీక్షల అబ్జర్వర్ రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డీబార్ చేయగా, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్‌కు షోకాస్ నోటీస్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు ఆదర్శం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు

నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో తమ 16వ ఏటనే అడవి బాట పట్టిందని భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిందన్నారు. దొరలు జాకీర్దారులు రజాకారుల ఆగడాలకు తమ పోరాటాల ద్వారా అడ్డుకట్ట వేసిందన్నారు. రజాకార్లు చేసిన మహిళలపై దాడులను మహిళలను సంఘటితం చేసి ఉద్యమించిందన్నారు. రెండు పర్యాయాలు తుంగతుర్తి ఎమ్మెల్యేగా పనిచేసే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలపై శాసనసభలో రాష్ట్ర ప్రజానీకం వైపు మాట్లాడే వారన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి ప్రజా సమస్యను పరిష్కరించడమే ఆమెకి ఇచ్చే ఘనమైన నివాళిన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీని వాస్, మండల కార్యదర్శి అశోక్, కాశన్న, మధు, సత్యనారాయణ, నరసింహ, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు, జిల్లా కార్యదర్శి పరిషరాములు, నాయకులు జగన్, మీసాల వెంకటయ్య, తిరుపతి, కొండల్, వెంకటయ్య, యూటీఎఫ్ నాయకులు నరసింహ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి.సలీం, కిరణ్ కుమార్, నాయకులు వెంకటేష్, భాస్కర్, నవీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్, తదితరులు పాల్గొన్నారు.







కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డిలు అన్నారు. మంగళవారం పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నపురావుపల్లి గ్రామ ఎంపీటీసీ రామచంద్రయ్య, కల్వకోల్ గ్రామ ఎంపీటీసీ-1 వెంకటస్వామి, దేవుల్ తిరుమలాపూర్ గ్రామ ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సమాజంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని శాఖలను అప్పుల పాలు చేసి సంవత్సరానికి రూ.40వేల కోట్ల మిత్తి కట్టే విధంగా ప్రజలపై భారం మోపిందని, అలాగే 7లక్షల కోట్ల అప్పు భారం మోపిందని, ఏ ఉద్దేశంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామో, ఆ ఫలితమంతా ఒక కేసీఆర్ కుటుంబానికి మాత్రమే దక్కిందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్త పల్లి జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వర రావు, దేవుల్ తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ వి.సత్యం, గంట్రావ్‌పల్లి పగడాల చిన్నయ్య, వెన్నచర్ల గ్రామ ఎంపీటీసీ డి.రవికుమార్, కాంగ్రెస్ నాయకులు లోకినేని లక్ష్మణ్ రావు, కొండల్ గౌడ్, గుమ్మకొండ రమేష్, కొత్త యాపట్ల గ్రామ ఉపసర్పంచ్ మల్లయ్య, దేవుల్ తిర్మలాపూర్ గ్రామ ఉప సర్పంచ్ వి.శ్రీనివాస్, కవి గాయకుడు, రచయిత గాదరి చంద్రశేఖర్, కొత్తపేట రాకేష్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల ఎంపీటీసీ సుమలత, శేషేంద్ర కుమార్, మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సుమలత మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఎంతో నలిగిపోయామన్నారు. ప్రజల అందాల్సిన అభివృద్ధి పనులు అందలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీలో పని చేయాలని ప్రజలకు సేవలు అందించాలని ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలలో ఎలాగైతే కాంగ్రెస్ విజయం పొందిందో అలాగే ఎంపీ ఎన్నికల్లో కూడా విజయం సాధించాలన్నారు.



కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానిక జర్నలిస్టులు

కందనూలు : జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డులో బస్టాండ్ ఆవరణలో గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోనే ప్రెస్‌క్లబ్ కోసం గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు స్థలాన్ని కేటాయించారని, అట్టి స్థలంలో నిర్మాణంలో ఉన్న దుకాణాలపై మంగళవారం టీఎస్ ఆర్టీసీకి చెందిన డీఎం, కొందరు ఉద్యోగులు దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ అందులో ఉన్న వారిని భయ భ్రాంతులకు గురి చేశారని అలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకొని ప్రెస్ క్లబ్‌కు రక్షణ కల్పించాలని స్థానిక జర్నలిస్టులు పోలీసులను ఆశ్రయించారు. గతంలో కబ్జాకు ఎక్కించిన వారి ఆగడాలను ఎండగట్టి నిర్మాణం చేపట్టిన జర్నలిస్టుల కు ఆర్టీసీ అధికారులు బెదిరింపులకుదిగడం జరిగిందని, ఇటీవల కబ్జాకు ఎక్కించిన సంఘటన మంగళవారం స్థానిక ఎస్సైకి రాతపూర్వకంగా, మౌఖికంగా ఫిర్యాదు చేసిన సందర్భంలో పోలీసులు ఇరువురిని పిలిచి మాట్లాడుదామని వివరించారని కానీ ఆర్టీసీ ఉద్యోగులు దౌర్జన్యంగా జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కబ్జాకు ఎక్కించారని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. డీవీ.చారి, బాబు రావు, బాల్‌రెడ్డి, శ్రీశైలం, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నట్లు వారిపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కందికొండ మోహన్, పి.వెంకటస్వామి, కంచర్ల శ్యామ్, దస్తగిరి, ఎస్ఎస్.బాబు, సహదేవుడు, సందు యాదగిరి, కందికొండ రమేష్, భరత్, వసీం, విజయ భాస్కర్, శ్రీహర్ష, రాంప్రకాష్, పాల్గొన్నారు.





పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే పోటీ

నవతెలంగాణ- కందనూలు


బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఇంచార్జ్‌లు బీసమొళ్ళ యోసేఫ్, అంతటి నాగన్నలు హాజరై మాట్లాడారు. పార్టీలోకి వ్యక్తులు వస్తుంటారు, పోతుంటారని, పార్టీ నిరంతరం నడుస్తూనే ఉంటుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ 17స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఏ కూటమితో బీఎస్పీకి పొత్తులు లేవన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా శ్రమించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి గెలుపు కోసం పని చేద్దామన్నారు. అట్లాగే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కుట్రలకు బహుజనులు బలి కావొద్దని కోరారు. కేసీఆర్ జిత్తులమారి నక్క అనీ విమర్శించారు. కేసీఆర్ కుట్రలను దీటుగా ఎదుర్కొని, బీఎస్పీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా మహిళా కన్వీనర్ అవధాని సృజన, జిల్లా కోశాధికారి కేశపాగ వెంకటేష్, నాగర్‌కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్, అచ్చం పేట్ అసెంబ్లీ అధ్యక్షులు గుద్దటి మల్లయ్య, కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు పెద్దమారు సుధాకర్, నాగర్‌కర్నూలు అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కార్యదర్శి రాంచందర్, నాయకులు కదిరేపాడు కృష్ణయ్య, పారిజాత, మబ్బు రాము, శివకృష్ణ, శ్రీహరి, రఘువంశీ, శ్రీరాములు, రమేష్, బాలరాజు, శ్రీకాంత్, బీవీఎఫ్ కన్వీనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు

నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో మంగళవారం స్కూల్ కెళ్లే చిన్నారులపై దాడి చేసిన పిచ్చి కుక్కలు ఒకే రోజు 7మంది చిన్నారులపై దాడి చేసిన వీధి కుక్కలు తీవ్ర గాయాలతో నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రికి తరలించి చిన్నారులకు చికిత్స అందించారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య



బిజినేపల్లి : జర్ద, తాగుడు మానేయాలని భర్త మందలించాడని మనస్థాపం చెందిన పార్వతమ్మ(40) అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మండలంలోని పోలేపల్లి తాండకు చెందిన మృతురాలు కల్లు, జర్దకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకుంటుందని భర్త గోపాల్ నాయక్ మందలించాడు. నలుగురిలో భర్త మందలించడంతో అవమానంగా భావించి ఇంట్లో ఉన్న పురుగుల మందు ను సేవించింది. గమనించిన కుమారుడు సాయి నాయక్ వెంటనే ప్రైవేట్ వాహనంలో నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. మృతురాలి కుమారుడు సాయినాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అవమానంతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి : భార్య కాపురానికి రాకపోగా తనపై కోర్టులో కేసు పెట్టిందని అవమాన భారంతో వేముల చక్రవర్తి(32) అనే వ్యక్తి ఉరేసుకొగా ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నాగశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని మంగనూర్‌కు చెందిన మృతుడు వేముల చక్రవర్తికి ఇదే మండలంలోని గంగారంకు చెందిన దేవితో 12 ఏండ్ల క్రిత్తం వివాహమయ్యింది. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. మద్యం తాగి పట్టించుకోవడం లేదని ఏడాదిన్నర క్రిత్తం భర్తను వదిలేసి పిల్లలతో కలిసి తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళింది. అంతేకాకుండా కోర్టులో భర్తపై కేసు పెట్టింది. ఈ క్రమంలో కోర్టు ఆవరణలో భార్య అవమానించిందని మనస్థాపం చెంది ఇంటికి వచ్చి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల్
బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

భరోసా సెంటర్‌ను .. సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : బాధిత మహిళలు భరోసా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా సెంటర్ లోనీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. జిల్లా పరిధిలో హింసకు గురి అయిన, శారీరికంగా, లైంగికంగా, ఆపదలో ఉన్న మహిళలు అత్యాచారానికి గురైన చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సరైన సమయంలో రక్షణ, వైద్య, న్యాయ సహాయం అందించాలని, నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత మహిళలకు భరోసా కల్పించి అండగా ఉండి వారికి ఆత్మస్థైర్యాన్ని పెంచి మెరుగైన జీవ నానికి భరోసా కల్పించాలన్నారు. జిల్లా పరిధిలో ఎవరైనా బాధిత మహిళలు ఉన్న ఫోక్సో, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ సంబంధించిన కేసులలో సత్వర న్యాయం చేయుటకు భరోసా సెంటర్‌కు బదిలీ చేయడం వలన మెడికల్ ఎగ్జామినేషన్ బాధితురాలి, వాంగ్మూలం నమోదు బాధితురాలికి కౌన్సెలింగ్ ఇప్పిం చడం,164 స్టేట్ మెంట్ రికార్డు చేయడం బాధితురాలకు షెల్టర్ ఇవ్వడం, వారికి వైద్య సహాయం కల్పిస్తామని అన్నారు. తద్వారా బాధితురాలు పోలీస్ స్టేషన్ కు పదే పదే తిరగాల్సిన అవసరం ఉండదని వారు కూడా తమకు భరోసా కల్పించే అధికారులతో మనసు విప్పి జరిగిన అన్యాయాన్ని వివరించ వచ్చని భరోసా సెంటర్ లో తమకు ఎదురైన సమస్యను ఫిర్యాదు చేయడానికి భయపడవలసిన అవసరం లేదని, అటువంటి వారికి అండగా నిలిచేది భరోసా కేంద్రం అని అన్నారు. బాధిత మహిళలు భరోసా సెంటర్ ను సద్విని యోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రామ్ లాల్, శివ శంకర్, ఆర్ ఐ శ్రీకాంత్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సునిత, కౌన్సిలర్ ప్రమీల, రాధిక పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీ.టీమ్ : ఏఎస్ఐ శ్రీదేవీ



మరికల్ : మహిళల రక్షణకు షీ.టీమ్ పనిచేస్తుందని ఏఎస్ఐ శ్రీదేవీ అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మంగళవారం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఎస్ డబ్ల్యూఆర్ఎస్, కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పలు సామాజిక అంశాలపై బాల్య వివాహాలు, గుడ్ టచ్ బడ్ టచ్, మహిళల అక్రమ రవాణా, అమ్మాయిలను వేదించడం, బాలకార్మిక వ్యవస్థ, మూఢనమ్మకాలు తదితర వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవీ మాట్లాడుతూ జిల్లా మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుం దన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 87126 70398 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాగి అంబలి కేంద్రం ప్రారంభం



ఉట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వేసవి కాలంలో కొంత మేరకు ఆకలి తీర్చాలని ఉద్దేశంతో మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రాగి అంబలి కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆర్. నరసింహ ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో తన సొంత డబ్బులతో రాగి అంబలి కేంద్రాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్. నరసింహ మాట్లాడుతూ వేసవికాలం పూర్తయ్యే వరకు నిత్యం ఉపాధి కూలీలకు రాగి అంబలి పంపిణీ చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. నిత్యం రూ.500 నుంచి రూ. 800ల వరకు రాగి అంబలి కోసం ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఉపాధి కూలీలు మాట్లాడుతూ తమకు కొంతమేరకు ఆకలి తీర్చే విధంగా అంబలి ఉందని అభిప్రాయ వ్యక్తం చేశారు. రాగి అంబలి పంపిణీ చేయడం పట్ల ఉపాధి కూలీలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సెక్షన్ ఇన్చార్జి పోలీసులకు శిక్షణ

నారాయణపేటటౌన్: నారాయణపేట జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలలోనీ సెక్షన్ ఇంచార్జ్ పోలీస్ అధికారులకు ఎస్ఐ మురళి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించే అధికారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలు , వివిధ వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి అన్ని సమయ, సందర్భాలలో ఎస్ హెచ్ ఓ తో పాటు అందరి అధికారుల విధుల మధ్య సమన్వయం చేసుకుంటు పరిస్థితులకు అనుగుణంగా విధుల విభజన, స్టేషన్ నిర్వహణ వంటి బాధ్యతలు నిర్వర్తిస్తూ నిరంతరం తక్షణం ప్రజలకు సేవలు అందించుటకు పోలీస్ వ్యవస్థపై బాధితులకు, ఫిర్యాదు దారులకు ప్రజల విశ్వాసం పెంపొందించేందుకు తోడ్పడాలన్నారు. సెక్షన్ ఇన్‌చార్జ్ అధికారి సమర్థవంతంగా ప్రభావంతంగా విధులు నిర్వర్తించటకు గాను కొన్ని బాధ్యతలు నిర్వర్తించాలని స్టేషన్ నిర్వహణ బాధ్యతలు, సిబ్బంది నిర్వహణ బాధ్యతలు, నేర నివారణ బాధ్యతలు, నేర పరిశోధన బాధ్యతలు ముఖ్యమైనవి నిర్వర్తించాలని తెలిపారు. వివిధ వర్టికల్స్ అధికారులు ఇతర సిబ్బంది వారి విధులు నిర్వర్తించడంలో వారిని సమన్వయం పరుస్తూ సమన్వయకర్తగా వ్యవహరించాలని అన్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సంబంధిత సిబ్బందిని పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు విధులు హాజరైన సిబ్బందికి క్రమం తప్పకుండా రోల్ కాల్ ని నిర్వహిస్తూ వారి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా పీఎస్‌లోని పనులను, ప్రాధాన్యతలను బట్టి ఎస్‌హెచ్‌ఓ సూచనలను అనుసరించి సిబ్బందికి విధులను కేటాయించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే అన్ని నేరాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం విసాబుల్ పోలీసింగ్ పెంపొందించుటకు క్రైమ్ మ్యాపింగ్, వెహికల్ ట్రాకింగ్ అప్లికేషన్ల ద్వారా బ్లూ కోట్స్, పెట్రోల్ కార్స్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించేటట్లు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100 నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించి అవసరమైన తగిన చర్యలు తీసుకుని క్రైమ్ సిబ్బంది, బ్లూ కోట్స్, పెట్రో కార్సు సిబ్బందికి సూచనలు అందించి సమన్వయం చేసుకొని నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం వారికి సమాచారం అందించి సాధ్యమైనంత వేగంగా వారు నేర స్థలం చేరుకునేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించే సెక్షన్ ఇంచార్జ్ పోలీసు అధికారులు ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల అందజేత

మక్తల్ : రంజాన్ మాసం నిరుపేదలకు సహాయం చేసే మాసంగా భావిస్తూ మక్తల్ బీసీ కాలనీ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్‌లు మక్తల్ మున్సిపల్ కో.ఆప్షన్ సభ్యుడు షంషుద్దీన్ తనవంతు సహాయంగా ఒక బ్యారల్ టబ్బును మక్తల్ వాసి ఎరుకలి మోగిలప్ప అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, రహీం పటేల్, సలాం , బీసీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ జాగిలాలతో తనిఖీలు



క్రిష్ణా : పోలీస్ జాగిలాలతో నారాయణపేట జిల్లా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మంగళవారం కృష్ణ పోలీసులు, బాంబు స్కాడ్ కృష్ణా రైల్వే స్టేషన్ లో పోలీస్ జాగిలాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్ ,గంజాయి, మత్తు పదార్థాలు రవాణా చేసిన సరఫరా చేసిన అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే అనుమానిత వ్యక్తులు ఎవరైనా బ్యాగులు , వాహనాలు గాని జన సమూహం గల ప్రాంతాల్లో, పబ్లిక్ ప్రదేశాలలో వదిలివేయబడి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో బాంబు స్కాడ్, పోలీస్ జాగిలాలు, పోలీసు సిబంది పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ఏ.వెంకటస్వామి

జోగులాంబ గద్వాల : తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ద్వితీయ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ళ వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం, వారికి శిక్షణ ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు.నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తుపాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా రజాకారులకు సింహస్వప్నంగా నిలబడ్డారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని తెలిపారు. నాటి డిమాండ్లే నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. భూమికోసం, ఇంటి కోసం సంవత్సరాల తరబడి కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలోని కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో స్వరాజ్యం గారితో పాటు అనేకమంది నాయకులు నాయకత్వం వహించారని, అందులో వారు ఒకరని చెప్పారు. అందుకే ఆమె పోరాట స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధం తోపాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడటంలో ముందున్నారని తెలిపారు. నాటి దొరలు, భూస్వాములు, నైజాం రజాకార్ల పాలిట స్వరాజ్యం సింహ స్వప్నమన్నారు.1945-48 సంవత్సరాల్లో సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి నైజాం సర్కారును గడగడలాడించారని పేర్కొన్నారు.పోరాట చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోయే యోధురాలు అని తెలిపారు. సమాజ మార్పు కోసం చివరి క్షణం వరకు అలుపెరగని పోరాటం చేసిన వీరవనిత అన్నారు.ఈ కార్యక్రమంలో నాయ కులు రంగన్న, రామకృష్ణ, వెంకటరాజా, భీమన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



గట్టులో..

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిద్దాం..

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద

గట్టు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని ఆమె ఆశయాలను కొనసాగిద్దామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మద అన్నారు. మంగళవారం గట్టు గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని.. వెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న అకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. భూమి, భుక్తి , విముక్తి పోరాటాలు ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. మల్లు స్వరాజ్యం తన పదకొండవ ఏట నుంచి ప్రజా ఉద్యమాలలో పాల్గొని తుంగతుర్తి కి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తన జీవితాంతం ప్రజల కోసం పోరాడిందన్నారు. నేటి పాలకులు మద్యం , మత్తు పదార్థాలు నియంత్రి ంచడంలో ఘోరంగా విఫలం చెందుతున్నారని అన్నారు. ప్రజలు విద్య ,వైద్యం ఉపాధి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని గ్రామాలలో వృద్ధులు పిల్లలు సరియైన పోషక ఆహారం లేక సరియైన వైద్యం చేయించుకోలేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో నర్సమ్మ , నీలమ్మ, గోవిందమ్మ, సువర్ణ, పద్మమ్మ, జములమ్మ , నర్సమ్మ , సవారీ తదితరులు పాల్గొన్నారు.

చదువు మానేసిన అమ్మాయిలను ఓపెన్ స్కూల్లో చేర్పించాలి

- జండర్ స్పెషలిస్ట్ నరసింహ



ఉట్కూర్ : చదువు మధ్యలో మానివేసిన అమ్మాయిలను ఓపెన్ స్కూల్లో చేర్పించాలని జండర్ స్పెషలిస్ట్ నరసింహ అన్నారు. మండలంలోని, చిన్నపోర్ల గ్రామంలో మైనార్టీ కమ్యూనిటీ వారితో మహిళాభివృద్ధి , శిశు సంక్షేమా శాఖ, లిబేటి బచావో - బేటి పడావోలి అధ్వర్యంలో ఉర్దూ మీడియం పాఠశాల ఆవరణంలో అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జండార్ స్పెషలిస్ట్ నరసింహా బేటి బచావో.. బేటి పడావో పథక ముఖ్య ఉద్దేశం ఆడపిల్లలను చదివించడాం వారిని ఎదగా నిద్దాం అని అన్నారు. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మయిలను చదువు మధ్యలో మానిపించారాదని, ఎవరూ కుడా బాల్య వివాహాలను చేయరాదని,బాల్య వివాహాలు చేసే వారిని ప్రోత్సాహించారాదని అన్నారు. జిల్లా కలెక్టర్ సహకరంతో అమ్మాయిలు చదువు మధ్యలో మానివేసిన అమ్మాయిలను ఓపెన్ స్కుల్ లో చేర్పిచండం జరుగుతుందన్నారు.అలా ఎవరైన ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. అనంతరం గ్రామస్తుడు సల్మాన్ మట్లాడుతూ పిల్లల చదువు కోసం తగిన ఎర్పాట్లు చేయాలని, మా గ్రామం నుంచి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పిల్లలకు ఉచిత కంప్యూట శిక్షణ కేంద్రలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న కంప్యూటర్ లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అన్నీ రంగాలలో కుడా తమ కమ్యూనిటీ పిల్లల కోసం ప్రభుత్వ పథకలను మాకు చేరే వరకు తీసుకొని రావాలన్నారు. అశ్రయ స్వచ్ఛంధ సంస్థ నరేష్ లెబర్ కార్డ్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్. రఫీ, జావిద్, ఎస్ ఎం షకిల్ , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయంలోనే మైనార్టీలకు సముచిత స్థానం

- జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు - ఇఫ్తార్ విందు



గట్టు : కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తుందని జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు అన్నారు. సోమవారం రాత్రి జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో మైనార్టీలకు తుమ్మలపల్లి రవి నాయుడు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో మైనారిటీ సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెందల రాజేష్, షఫీ, ఖాదీర్, మహబూబ్, మౌను, షకీల్, వీరేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి

- పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం

మక్తల్ : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు తక్షణమే జాతీయ హోదా ప్రకటించాలని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర రుద్రసముద్రం రామలింగం డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఏమాత్రం తెలంగాణపై ప్రేమ ఉంటే వెంటనే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హోదా కల్పించాలని అన్నారు. ఉమ్మడి పాల మూరు జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఈ పాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం పూర్తిగా సస్యశ్యా మలం అవుతుందన్నారు. ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ , కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసిన గొప్ప పనులు ఏంటని ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నాటి స్వాతంత్ర్యం నుంచి నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనా అయినా కూడా ఇంకా వెనకబడిపోతూనే ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి 100 రోజుల పరిపాలన దాటిన నేటి వరకు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, వెంటనే రైతుబంధు నిధులు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ ,బీసీ వసతి గృహాల తనిఖీ

అయిజ : అయిజ పట్టణంలోని ఎస్సీ ,బీసీ వసతి గృహాలను జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి శ్వేతా ప్రియదర్శిని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు చక్కగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆమె వార్డెన్లకు సూచించారు. ప్రతి విద్యార్థి ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించాలని చూడాలని కోరారు కార్యక్రమంలో వార్డెన్లు కృష్ణ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్



క్రిష్ణా : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్ పశు పెంపకందారులకు సూచించారు. కృష్ణా మండలం గుడేబల్లూర్ గ్రామంలోని వాసునగర్‌లో మంగళవారం చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువులు అనారోగ్యానికి గురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది లింగన్న, గోపాలమిత్ర హనుమంతరావు, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



నూతన భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే

మక్తల్ : మక్తల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన పోస్ట్ ఆఫీస్ , తహసీల్దార్ , పాత విశ్రాంతి భవనములను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ఉపయోగంలో లేని భవనాలను ప్రజలకు వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మత్స్యకర సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్ , మైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ , కావలి రాజేందర్ , అనిల్ పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలోని రైతు సదస్సుకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 23న జరిగే రైతు వేదిక సదస్సుకు రైతులందరూ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాదుకు వచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలోని రైతుల జరుగుతున్న కష్టాలు, అన్యాయాలకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు నాగరాజు , సురేష్, రైతులు తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని యువక మండలి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థి, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షులు రవికిరణ్ మాట్లాడుతూ మరికల్ యువక మండలి కార్యాలయం వద్ద పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసూరు రవికుమార్, రాఘవేందర్, జీ. గోవర్ధన్, హరీష్, కట్టప్ప, జే మల్లయ్య, మంగలి రఘు పాల్గొన్నారు.

రెండో రోజు 'పది' పరీక్షలు ప్రశాంతం

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు రెండవ రోజు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో రెండు సెంటర్లు, గురుకుల పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్, రెండు సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు. 538 పరీక్ష రాయాల్సి ఉండగా, 536 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఉదయం 9: 30 గంటల నుంచి మధ్యాహ్నం 12 : 30 గంటల వరకు విద్యార్థుల పరీక్ష రాశారు. ఎస్సై మురళి మాట్లాడుతూ పరీక్షలు పూర్తి అయ్యేవరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ కొనసాగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద గుంపులు, గుంపులు ఉండకూడదని, అధికారులకు సహకరించాలని, ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లో, మీసేవ కేంద్రాలు , పరీక్ష ముగిసే వరకు బంద్ చేయాలని సూచించారు.